
శనివారం
29 మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 121

TELTEL/2021/81079
ఆంధ్రప్రదేశ్
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



# ఐఐటీల స్థాపన గొప్ప ముందడుగు

- ఆర్థిక సంస్కరణలు భారత్‌ను నిలబెట్టాయి
- మరో 40 ఏళ్ల వరకు మనకు జనాభా సమస్య లేదు
- మద్రాస్ ఐఐటి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**చెన్నై, అక్షరవిజేత :** ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991లో తీసుకొచ్చిన సంస్క రణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని చంద్రబాబు తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందని అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని,ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగింది అని చెప్పారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందన్నారు. అందుకే దేశానికి మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదు అని సిఎం చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెన్నైలో పర్యటిస్తున్నారు. శుక్రవారం మద్రాసు ఐఐటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025'లో పాల్గన్న ముఖ్యమంత్రి ... ఐఐటీ విద్యార్థులతో మాట్లాడారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో మనది పదో ఆర్థిక వ్యవస్థ అని, ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందని చెప్పారు. భారత్‌కు ఉన్న గొప్పవరం జనాభా అని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. మనమంతా కలిషి చేస్తే

వివరాలు 2లో



# బ్యాంకాక్‌లో భూకంపం

**బ్యాంకాక్, అక్షరవిజేత :** మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్ల- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్

వివరాలు 2లో

# వేసవి ఎండలతో తాగునీటి సరఫరాపై

**- అధికారులతో సమీక్షించిన మంత్రి నారాయణ**



**అమరావతి, అక్షరవిజేత :** ఎండలు దంచికొడు తున్నాయి.. రికార్డుస్థాయిలో గరిష్ట ఉష్ణోగ్ర తలు నమోదు అవుతున్నాయి.. దీంతో, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఫోకస్ పెట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మరోవైపు.. మున్సి పాలిటీల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మంత్రి నారాయణ దృష్టిసారించారు.. తాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికా రులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు..వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.. తాగు నీరు సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు.. మున్సిపల్ శాఖ ఉన్నతాధి కారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఇంజినీర్

వివరాలు 2లో





# భూకంపాల ప్రధాని మోడీ ఆరా

**- మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట**

**న్యూఢిల్లీ, అక్షరవిజేత :** భారీ భూప్రకంపనలతో బ్యాంకాక్, మయన్మార్ వణికిపోయాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. భయంతో జనాలు బయటకు పరుగులు తీశారు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూలిపోయాయి. ఈ ఘటనలో భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండొచ్చని

వివరాలు 2లో

# 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన




**అమరావతి, అక్షరవిజేత :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే మెజార్టీ పదవుల్లో కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలను కూర్చోబెట్టిన ప్రభుత్వం.. మరో 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది.. 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి.. ఆ తర్వాత వారి పేర్లను ప్రకటించింది.. తాజాగా ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టీడీపీ నేతలకు, 8 జనసేన పార్టీ నేతలకు, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది తెలుగుదేశం పార్టీ.. ఇక, కూటమి ప్రభుత్వం ప్రకటించిన 47 మార్కెట్ కమిటీ-లకు సంబంధించిన.. కమిటీలతో పాటు-.. కమిటీ- చైర్మన్‌గా ఎంపికైన నేతల పేర్లు.. వారు ఏ పార్టీకి చెందినవారు అనే విషయాన్ని జాబితాగా విడుదల చేశారు.



# వల్లభనేని వంశీ కి భారీషాక్

**అమరావతి, అక్షరవిజేత :** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనే ని వంశీకి మరోసారి భారీ షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి చుక్కెదురైంది. ఈ కేసులో వంశీ దాఖలు చేసి న బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ ఎస్టీ కోర్టు డిస్మిస్ చేసింది. న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రాసిక్యూషన్ తరపు వాదనలను తాము పరి గణనలోకి తీసుకోలేదని తెలిపింది. అలాగే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఐఓకు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటి షన్ వాదనల సందర్భంగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరి ంచారని ఎస్సీఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం వెల్లడించింది.

# ట్రూఅప్ ఛార్జీల పేరుతో భారం మోపొద్దు

**- గూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన**




# పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రతిపాదన

- తిరస్కరిస్తూ తిప్పి పంపిన కేంద్రం

**న్యూఢిల్లీ, అక్షరవిజేత :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో.. ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



# పోలవరాన్ని 72 శాతం పూర్తి చేసిన బాబు

- మిగతా 28శాతం పూర్తి చేయలేక పోయిన జగన్
- మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు, అక్షరవిజేత :** 2014-19 నందు పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించి 72 శాతం చంద్రబాబు పూర్తి చేశారని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఐదేళ్లపాటు ఏలిన జగన్ మిగా 28శాతం పూర్తి చేయకుండా నిధులు ఖర్చు చేశారని మండిపడ్డారు. శు క్రవారం మంత్రి పాలకొల్లులోని టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాడు మధుకాన్ కాంట్రాక్టర్ను రద్దుచేసి రాజశేఖర్ రెడ్డి మొదటి విధ్వంసం చేస్తే.. 2019 నందు రివర్స్ టెండరింగ్ పేరు చెప్పి 17 నెల లు ఏజెన్సీ లేకుండా జగన్ రెండో విధ్వంసం

వివరాలు 2లో



## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

**అమరావతి,మార్చి 28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల జాతర మొదలైంది. 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

## భూకంపాల ప్రధాని మోడీ ఆరా

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండా లని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభు త్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్ లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకు న్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రక ంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాప కులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు.సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## వేసవి ఎండలతో తాగునీటి సరఫరాపై దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

వారంలో మూడు సార్లు డ్రింకింగ్ వాటర్ సరఫరాపై సమీక్ష చేస్తానని వెల్లడించారు మంత్రి నారాయణ.. శివా రు ప్రాంతాలకు కూడా అవసరమైన మేర డ్రింకింగ్ వాటర్ స్లపై చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.. పారిశుధ్యం పైనా ప్రత్యే క దృష్టి పెట్టాలని సూచి ంచారు.. చెత్త పేరుకుపోకుండా ఎప్పటి కప్పుడు తొలగించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు

## ఎసిబికి చిక్కిన అవినీతి చేపలు

### - లక్ష లంచం తీసుకుంటుండగా పట్టివేత

**కాకినాడ,మార్చి 28:** ఎసిబిఇ మరో భారీ అవినీతి చేప చిక్కింది. లక్ష రూపాయల లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డిలు ఏసీబీ అధికారులకు చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. గ్యాస్ ఏజెన్సీ బదలాయింపు కోసం వెళితే లంచడం అడగడంతో అతను ఎసిబిని ఆశ్రయించారు. దీంతో ఎసిబి అధికారులు వలపన్ని అవనీతి చేపలను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి.. వీరిద్దరిని వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తునికి చెందిన ఆర్. రమేశ్‌బాబు తన భార్య పేరిట ఉన్న సమత గ్యాస్ ఏజెన్సీని కొన్ని కారణాల వల్ల తన పేరు మీదకు మార్చాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. అందుకు ఆయన రూ.లక్ష డిమాండ్ చేశారు.బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆనంద రావు నుంచి రూ. లక్ష, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి నుంచి రూ.25వేలు, అనధికారికంగా ఉన్న మరో రూ.80వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ వెలుగుల జగదీశ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును దర్యాప్తు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## శనగ రైతులకు కేంద్రం ఊరట

### - దిగుమతులపై 10శాతం సుంకం విధింపు

**న్యూఢిల్లీ,మార్చి 28:** దేశంలో ఈ ఏడాది దేశీ శనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది. దేశంలోని రైతులకు మేలు జరిగేలా ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి శనగ దిగుమతులపై 10శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పాటించిన సుంకం లేని విధానాన్ని రద్దు చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. బదులుగా ఏప్రిల్ 1

## ఐఐటీల స్థాపన గొప్ప ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

త్వరలోనే ప్రపంచంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటు న్నాయని, మన దేశానికి మరో 40 ఏళ్ల వరకూ ఆ సమస్య లేదు అని చంద్రబాబు ప్రసంగించారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని ప్రశంసించారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతున్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 35-40 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారనీ, ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారని విమర్శించారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌ను మొదట కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సంబంధం లేదని చెప్పారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానన్నారు. 45 నిమిషాలు తనతో మాట్లాడారని తెలిపారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ నెలకొల్పాలని కోరానన్నారు. ఇప్పుడు అదే సంస్థకు సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని సిఎం తెలిపారు. ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అంతా భారతీయులదేనని చెప్పారు. మరోవైపు సీఎం చంద్రబాబుకు మద్రాస్ ఐఐటీ- విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఆయన ప్రస్తావన వచ్చినప్పుడల్లా కేరింతలు, చప్పట్లతో ప్రాంగణం మార్మోగింది.

## మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

(మొదటి పేజీ తరువాయి)

జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడించింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత భారీ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూంకంపాలు సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. అనేక భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు- తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.

# ట్రూఅప్ ఛార్జీల పేరుతో భారం మోపొద్దు

### - గూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన

**తాడేపల్లిగూడెం,మార్చి 28:** ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపొద్దని, పెంచిన విద్యుత్ భారాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపు లో భాగంగా తాడేపల్లిగూడెం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జయలక్ష్మి థియేటర్ దగ్గర ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు.అనంతరం ఏఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు పేరుతో మరోసారి రాష్ట్ర ప్రజలమీద భారాలు మోపాడాన్ని ఆయన ఖండించారు. గత ప్రభుత్వం హయాంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ భారాలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికి తీరా అధికారంలోకి వచ్చిన కుటమి ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే ఎక్కువ విద్యుత్ భారాలు మోపుతున్నారని, స్మార్ట్ మీటర్లు సరవేగంగా బిగిస్తున్నారని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో ట్రూఆఫ్ చార్జీలు, సర్దుబాటు- చార్జీలు పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగు బుద్ది చెప్పారని ఆయన గుర్తు చేశారు.ట్రూఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై 8114 కోట్ల రూపాయలు భారాలు వేయడం వల్ల గృహ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పట్టణ నాయకులు కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యుత్ చట్టంలో భాగంగా స్మార్ట్ మీటర్ల ను బిగిస్తున్నారని ఆయన అన్నారు. ఎపిఇపిడిసిఎల్ పరిది విజయనగరం జిల్లా నుండి పశ్చిమ గోదావరి జిల్లా వరకు ఐదు జిల్లాల్లో వాణిజ్య సముదాయాలకు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొదట అమర్చిన తరువాత ఇళ్ళకు అమర్చాలని ప్రభుత్వ ఆలోచన అని, దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు.ఎన్నికల ముందు టిడిపి, జనసేన, బిజెపి విద్యుత్ చార్జీల పై చేసిన విమర్శలు అధికారం చేపట్టాక మరిచి పోయిందని ఆయన అన్నారు.టిడిపి కూటమి ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




# పోలవరాన్ని 72 శాతం పూర్తి చేసిన బాబు

(మొదటి పేజీ తరువాయి)




చేశారని మంత్రి చెప్పారు. జగన్ పోలవరం గురించి మాట్లాడుతుంటే రావణాసురుడు రాముడు గురించి, రాక్షసులు యజ్ఞాలు యాగాలు గురించి మాట్లాడుతున్నట్టు- ఉందని మంత్రి చెప్పారు. భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం ఇలా అన్ని ప్రాజెక్టులకు డయాఫ్రమ్ వాల్ ఉంటు- ందని అంటే ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటు-ందో తెలియని వ్యక్తి పోలవరం గురించి మాట్లాడడమా అని ఎద్దేవా చేశారు. పోలవరం నాకు అర్థం కాలేదు, అందుచేత ఎవరికీ అర్థం కాదు పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేము అన్న ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రికి పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా ..అని ప్రశ్నించారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే, 2021 జూన్, డిసెంబర్, 2022 జూన్ అంటూ అంటే డయాఫ్రం వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి సిఎం జగన్ అసెంబ్లీలో మాట్లాడాడని చెప్పారు. పోలవరం చరిత్రలో ఫేజ్-1, ఫేజ్-2 అంటూ 41.15 మరియు 45.72 మీటర్లకు తీసుకువచ్చింది జగన్ అన్నారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్ధం 17,500 క్యూసెక్కుల నుండి 9 వేలుకు, 6 అడుగుల వేలుకు తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. 9 నెలలు కూటమిపాలన లో పోలవరం కు రూ. 5052 కోట్లు- అడ్వాన్స్ గా చంద్రబాబు సాధించారు అన్నారు. 829 కోట్లు- నిర్వాసితులు ఖాతాలో చంద్రబాబు జమ చేశారు అన్నారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి అన్నారు. ఎగువ కాపర్ డ్యాం బలోపేతానికి బట్రస్ డ్యాం పనులు జరుగుతున్నాయి అన్నారు. జగన్ విధ్వంస ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు అని మంత్రి నిమ్మల హెచ్చరించారు.ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందో తెలియని వ్యక్తి కూడా పోలవరం గురించి మాట్లాడటమా? పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమన్న మాజీ మంత్రికి ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అన్నారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే.. అసలు డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థ్యం తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్. 9 నెలల కూటమి పాలనలో పోలవరానికి చంద్రబాబు రూ.5,052 కోట్లు- అడ్వాన్స్‌గా సాధించారు. రూ.829 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతానికి బట్రస్ డ్యామ్ పనులు జరుగుతున్నాయి. జగన్ ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని నిమ్మల మండిపడ్డారు.

## రంజాన్ వేళ పేద ముస్లీం మైనార్టీ సోదరుడి నివాసంలో మంత్రి నారా లోకేష్ ఇఫ్తార్ విందు

**ఆకస్మికంగా సందర్శన, సదరు కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరణ**
**అనంతరం ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న మంత్రి లోకేష్**
**ఇంటిని పరిశీలించి, కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి**
**కుటుంబ బాధ్యత తీసుకుంటానని, ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ**
**మంత్రి లోకేష్ రాకతో ఆనందంలో ముస్లీం మైనార్టీ కుటుంబం**



**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి...!**పవిత్ర రంజాన్ వేళ మంగళగిరి బస్టాండ్ సమీపంలోని పేద ముస్లీం మైనార్టీ సోదరుడు షేక్ షహెన్షా నివాసాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా సందర్శించారు. షహెన్షా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి లోకేష్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా షహెన్షా నివాసానికి చేరుకున్న మంత్రి లోకేష్ వుధూ(కాళ్లు, చేతులు కడుక్కోవడం) నిర్వహించి ముస్లీంల సంప్రదాయ కుఫీ టోపీ ధరించారు. అనంతరం సదరు ముస్లీం సోదరుడితో పాటు కుటుంబ సభ్యులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

**కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి లోకేష్**

ఇఫ్తార్ విందు సందర్భంగా షహెన్షా నివసిస్తున్న ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను మంత్రి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. షెహెన్షా తల్లిదండ్రులు షేక్ జమాలుద్దీన్, రెహ్మతున్నీసాలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏం పనిచేస్తారని జమాలుద్దీన్ ను మంత్రి ప్రశ్నించగా తాను టైలర్ నని, 50 ఏళ్లుగా టైలరింగ్ వృత్తి చేసుకుని కుటుంబాన్ని పోషించానని, ఇప్పుడు తన వయసు 70 ఏళ్లు పైబడటంతో ఆరోగ్యం సహకరించక ఇంటివద్దనే ఉంటున్నానని బదులిచ్చారు. కూటమి ప్రభుత్వం సకాలంలో అందించే రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ తో ఎంతో భరోసా లభిస్తోందని చెప్పారు. పెన్షన్ ఒకటో తేదీనే అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఆదేశించారని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా కూటమి ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ ను రూ.4వేలు అందిస్తోందని మంత్రి చెప్పారు. ఎంతమంది సంతానం అని మంత్రి ప్రశ్నించగా.. తనకు ఆరుగురు కుమార్తెలు, ఒక కుమారుడని బదులిచ్చారు. అందరికీ వివాహాలు పూర్తయి, మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారని బదులిచ్చారు. తన నలుగురు కుమార్తెలు మంగళగిరి పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటారని, ఇద్దరు కుమార్తెలు గుంటూరులో నివసిస్తారని బదులిచ్చారు. కుమారుడు షహెన్షా కష్టపడి పనిచేస్తాడని, అతనికి ముగ్గురు కుమార్తెలని బదులిచ్చారు.

**ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం :** జమాలుద్దీన్ మనవళ్లు, మనవరాళ్లను ఏం చదువుతున్నారని మంత్రి వాకబు చేశారు. తాము దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నామని బదులి చ్చారు. ఇష్టమైన సబ్జెక్ట్ ఏంటని ప్రశ్నిచంగా.. ఇంగ్లీష్ అని బదులిచ్చారు. అందరూ గర్వపడేవిధంగా చదవాలని మంత్రి వారిని ప్రోత్సహించారు. పిల్లలను చదివించే ఆర్థిక స్థోమత లేదని జమాలుద్దీన్ బదులివ్వగా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని, పిల్లలను బాగా చదివించాలని, కనీసం 12వ తరగతి వరకు చదివిస్తే.. వృత్తి విద్య శిక్షణ ద్వారా హెల్త్ కేర్, పర్యాటక రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, ఇంటర్ విద్య కరిక్యులమ్ లోనూ అనేక మార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు. స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దుతామని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ వాటర్ పనులు మే నెల నుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

**కుటుంబ బాధ్యత తీసుకుంటానని, ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ:** షహెన్షా నివసిస్తున్న ఇంటిని మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. సెంటు స్థలంలో ఇప్పుడుంటున్న రేకుల ఇంటిని తన తండ్రి నిర్మించి ఇచ్చారని, ఇరుకుగా మారడంతో ఇబ్బందులు పడుతున్నామని జమాలుద్దీన్ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ.. కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, నూతన ఇల్లు నిర్మించి ఇస్తానని, దిగులుపడవద్దని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించాలని, ఉద్యోగాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ధాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ అని, ఈ మాసంలో ముస్లీం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తారన్నారు. తాను పుట్టిపెరిగింది హైదరాబాద్ లోనని, హలీమ్ ను ఇష్టంగా తింటామని చెప్పారు.



# పడకేసిన పారిశుధ్యం! పంట పొలాలు డంపింగ్ ఆర్డర్

**పడకేసిన పారిశుధ్యం కనిపించని స్వచ్ఛ సంకల్పం ప్రకటనలకే పరిమితం అమలులో శూన్యం పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు**
**పేరుకు పోతున్న చెత్తాచెదారం... గ్రామమంతా దుర్గంధం**
**దోమలకు నిలయాలు, రోగాలకు కారణాలు**





**అక్షర విజేత హుకుంపేట ప్రతినిధి:**రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పరిశుభ్ర వాతావరణం కల్పించి రోగాలను పారద్రోలాలని ప్రభుత్వాలు స్వచ్ఛ సంకల్పం పేరుతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పక పాటించి గ్రామాలను పరిశుభ్రంగా ఉండాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు పట్టణలకే పరిమితం చేస్తున్నారే కానీ పరిసరాలు పరిశుభ్రం చేయడంలో చూపడం లేదు, మండల కేంద్రాలే అధ్వానంగా ఉంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఇంకెలా ఉంటుందో ఇట్టే ఊహించవచ్చు. వర్షాకాలం ప్రారంభమైతే చాలు మన్యంలోని గిరిజన గ్రామాల్లో జ్వరాలు విజృంభించడం, అనేకమంది ప్రత్యేక ప్రాణాలు కోల్పోవడం జరుగుతూనే ఉంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న సన్నంగా మరణాలు సంభవిస్తే ఆగ మేఘాలపై అధికారులు ప్రజాప్రతినిధులు పరుగులు తీస్తారు. యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపడతారు. అనంతరం మామూలే, ఆ గ్రామాల వైపు కన్నెత్తైన చూడరు. దీంతో వర్షాకాలం ప్రారంభం అవుతుంటే చాలు ఏజెన్సీలో గిరిజనులు భయాందోళన మధ్య నలిగిపోతుంటారు. అల్లూరి జిల్లా కేంద్రానికిదయనీయం. అందాల అరకులోయ పరిసరాలను పర్యటించేందుకు, పర్యాటకులుఅ ధికసంఖ్యల వస్తుంటారు. పాడేరు నుండి అరకు వైపు వెళ్లాలన్న అరకు నుండి పాడేరు మీదగా లంబసింగి వెళ్లాలన్న హుకుంపేట మండలం మీదుగానే వెళ్లాలి. హుకుంవేట మండల పరిస్థితి చూస్తే మేడిపండు చందంగా తయారైందనక తప్పుడు ప్రధాన రోడ్ల పక్కన, గ్రామంలో ఎక్కడబడితే అక్కడ మద్యం సీసాలు నీటి బాటల్స్ గ్లాసులు చెత్త చెదారం కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. ఒక వైపు ప్రభుత్వం ప్రతి గ్రామం పారిశుధ్యంతో ఉండాలని ఆదేశాలు ఇస్తుంటే ఇక్కడ మాత్రం పారిశుధ్యం అనేదిగతకొంతకాలంగా కనిపించడంలేదని 15 రోజులగా తీవ్రంగా వర్షం పడటంతో చెత్తంతా కుళ్ళిపోయి చాలా దారుణంగా ఉందని, దీని వల్ల దోమలు ఈగలు.. క్రిములు కీటకాలు చేరడంతో అనేక రోగాలు వచ్చే అవకాశం ఆగడలు పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేస్తున్న పంట పొలాల్లో పర్యాటకుల ముసుగులో ఉన్నకొందరు ముందు బాబులు, ఆకతాయిలు విచ్చలవిడిగా మద్యం తాగడం, అసాంఘిక కార్యకలాపాలకుపాల్పడుతున్నారని స్థానికులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడికక్కడే మద్యం సీసాలు వదలివేయడమే కాకుండా మూలమంత్ర విసర్జనలకు అందులోనే చేస్తున్నారని, మద్యం సీసాలు పగలగొడుతున్నారని, వ్యవసాయం చేస్తున్న క్రమంలో పచ్చని పంట పొలాల్లో వ్యవసాయం కాకుండా మందు బాటిళ్లు దర్శనమిస్తున్నాయని, రైతుల కాళ్లకు గాయాలు అవుతున్నాయని, చెప్పులు లేకుండా పొలాలకు వెళ్లాలంటే రైతులు భయపడాల్సిన పరిస్థితినెలకొందని ఆవేదన వ్యక్తపరిచారు. మండలకేంద్రంలోని ఇలాంటి దుస్థితి ఉన్నపటికీ సంబంధిత అధికారుల పట్టిపట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని, ప్రజాప్రతినిధులు అయితే మనకెందుకుఅన్నట్టుగా వున్నారని, ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందించి మందుబాబుల శృతిమించే ఆగడాలను అడ్డుకట్టవేయాలని,ఈ ప్రాంతప్రజలు కోరుతున్నారు.

# ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆధ్వర్యంలో ప్రశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం







**అక్షర విజేత చిలకలూరిపేట:**స్థానిక నరసరావుపేట రోడ్డులో ఉన్న ప్రశాంతి వృద్ధాశ్రమంలో గురువారం రాత్రి ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పాత్రికేయ కుటుంబ సభ్యుడి మాతృ మూర్తి కె మాలతి జ్ఞాపకార్థం వారి బంధువులు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం.ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ఏపీడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, అడపా అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అడపా అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారిది లాగ పని చేసే జర్నలిజం బాధ్యతలను బాధ్యతగా నిర్వహిస్తూనే సేవా కార్యక్రమాలు చేయాలని ఏపీడబ్ల్యూజే రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఇ చిన్న సహాయంగా మానవత్వంతో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతోఅదృష్టం గాభావిస్తున్నామని,దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా కార్య క్రమాలు ముందు ముందుకు ఎన్నో కార్యక్రమాలు చేస్తామని, ఇలాంటి సేవ, సహాయక కార్యక్రమాలు చేయడానికి దయచేసి ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి నిరుపేదలకు సేవలు అందించాలని అడపా అశోక్ కుమార్ కోరారు.గతంలో కూడా ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాలు క్లబ్ సభ్యులు సహకారంతో చేయడం జరిగిందని తెలిపారు భవిష్యత్తులో కూడా సేవ కార్యక్రమాలు విపత్తుల సమయంలో తనవంతు సహాయక చర్యల్లో పాల్గొనడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ దరియా వలి, కొచ్చర్ల చందు, మేదూరి ఆంజనేయులు, నాదెండ్ల సుందర్ బాబు, కొర్నేపాటి రమేష్, పెనుముల మనోహర్, బైరా సతీష్, బాలాజీ సింగ్, రావిపాటి రాజ, నరసింహ శ్రీకాంత్, సాంబశివరావు, శివ కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ భారం రద్దు చేయాలి




**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపద్దని, విద్యుత్ భారాన్ని రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏ ఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో మరోసారి ప్రజలమీద భారాలు మోపాడాన్ని ఖండించారు. ఇరవై సంవత్సరాల క్రితమే ప్రపంచ బ్యాంకు షరతులకు విద్యుత్ సంస్కరణలు మూడు తీసుకువస్తే రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించి అప్పటి ప్రభుత్వానికి తగు బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం హయాంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ భారాలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం కంటే ఎక్కువ విద్యుత్ భారాలు మోపుతున్నారని, స్మార్ట్ మీటర్లు సరవేగంగా బిగిస్తున్నారని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ట్రూఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగు బుద్ధి చెప్పారన్నారు. ట్రూఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై 8114 కోట్ల రూపాయలు భారాలు వేయడం వల్ల గృహ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ట్రూఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు వసూళ్లు చేయడం వలన పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంపై భారం పడుతుందన్నారు. సిపిఎం పట్టణ నాయకులు కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ముందు టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల పై ఇంధన సర్దుబాటు చార్జీలు 8114 కోట్లు,ట్రూఆఫ్ చార్జీలు 11826 కోట్లు మొత్తం 19940 కోట్లు వసూలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యుత్ చట్టంలో భాగంగా స్మార్ట్‌మీటర్లను బిగిస్తున్నారని అన్నారు. ఎపిఇపిడిసిఎల్ పరిధి విజయనగరం జిల్లా నుండి పశ్చిమ గోదావరి జిల్లా వరకు ఐదు జిల్లాల్లో వాణిజ్య సముదాయాలకు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొదట అమర్చిన తరువాత ఇళ్ళకు అమర్చాలని ప్రభుత్వ ఆలోచన అని, దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు టిడిపి, జనసేన, బిజెపి విద్యుత్ చార్జీల పై చేసిన విమర్శలు అధికారం చేపట్టాక మరిచి పోయారని అన్నారు.మోడి ఆదేశాలను వ్యతిరేకించలేక అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజలు విద్యుత్ భారాల పై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, లేకపోతే భవిష్యత్ లో మరింత భారాలు మోయాల్సి ఉంటుందన్నారు.టిడిపి కూటమి ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమానికి జవ్వాది శ్రీను, సత్తి కోదండ రామిరెడ్డి,మీసాల శ్రీను, దేశంశెట్టి సతీష్,పెనుగంటి దుర్గా, నరమాల కృష్ణ, యడవల్లి వెంకట దుర్గారావు,పోతు శ్రీను,శిద్దిరెడ్డి శేషుబాబు,తేతలి నాగిరెడ్డి పాల్గొన్నారు.

# సామూహిక కుంకుమ పూజలు





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తాడేపల్లి గూడెం గ్రామ దేవత అయిన బలుసులమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అష్టలక్ష్మి ఆరాధనాపూర్వక సామూహిక సౌభాగ్య కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. వందలాదిమంది మహిళలు పాల్గొని అమ్మవారిని కుంకుమతో అర్చించారు. కార్యక్రమానికి ఈవని రామచంద్ర సోమయాజులు ఘనపాటి ఆధ్వర్యంలో పరిమళ బాదంపూడి ఫణీంద్ర శర్మ బ్రహ్మత్వంలో ఆలయ అర్చకులు వెలవలపల్లి ప్రదీప్, శర్మ గోపీనాథ్ శర్మ, బాదంపూడి మల్లికార్జున శర్మ నేతృత్వం వహించారు. ఆలయ చైర్మన్ శ్రీరంగం రామాంజనేయులు, కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, సందక విజయ్, దాట్ల జగన్నాథరాజు పాల్గొన్నారు.

## ప్రజల మనసులో మాట.. ప్రచురించిన అక్షర విజేత.. సమస్యకు టాటా.



**అక్షర విజేత ఉదయగిరి:**" ముందు చూపు కరువాయేనా " అనే శీర్షికతో ప్రజల మనస్సులో మాటను ఉదయగిరి సుందరీకరణలో భాగంగా ట్యాంక్ బండ్ లోవున్న నీటిని తొడేస్తే తీవ్ర నీటి ఎద్దడిని ఉదయగిరి ప్రజలు ఎదుర్కొనే అవకాశం వుందని గ్రహించి అక్షర విజేత ప్రచురించిన తరువాత ప్రజల్లో మరియు ప్రజా ప్రతినిధులలో ఒక ఆలోచన మొదలైంది దాని కార్యరూపమే గురువారం ఉదయగిరి మండల సర్వ సభ్య సమావేశం లో ప్రజా ప్రతినిధుల సూచన మేరకు ఉదయగిరి ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులు ప్రస్తుతం వాయిదా వేస్తున్నట్టు ఎంఎల్ఏ కాకర్ల సురేష్ ప్రకటించారు. ఒకవేళ పనులు మొదలై ట్యాంక్ బండ్ లో వున్న నీటిని బయటకు తరలించి ఉంటే ఉదయగిరి ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొనేవారు. ఈ కథనం ద్వారా సమస్య వెలుగులోకి రావడం సమస్యను పరిష్కరించడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రతి క్షణం ప్రజా సమస్యలపై పోరాటం ఇదే అక్షర విజేత లక్ష్యం.

## రెవెన్యూ సమస్యల పరిష్కారం దొరికేనా .. రైతుల కష్టాలు తీరేనా.



**అక్షర విజేత ఉదయగిరి:**ఉదయగిరి నియోజక వర్గంలో ప్రధాన సమస్యల్లో భూసమస్య ఒకటి అనేది అందరికీ విదితమే. నిత్యం రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగిన సమస్య పరిష్కరించని వైనం. ప్రస్తుతం ఎంఎల్ఏ కాకర్ల సురేష్ దీనిపై వరుస సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరుగుతుంది.. ముఖ్యంగా వింజమూరు, కలిగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, ఉదయగిరి లో ఎక్కువ ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ మండలాల్లో అత్యధిక ఫిర్యాదులు అందుతుడడం తో సమస్యల పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నా అని ఎంఎల్ఏ పేర్కొన్నారు.

## ఆగనీ తెలుగు తమ్ముళ్ళ కుమ్ములాటలు

**అక్షర విజేత ఉదయగిరి:**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం లో తెలుగు తమ్ముళ్ళ కుమ్ములాటలు ఇప్పట్లో ఆగేలా లేవు. మొన్న ఉదయగిరి మండల సర్వసభ్య సమావేశం లో సాక్షాత్తు ఎంఎల్ఏ ఎదుటే బాహాభాషి కి దిగిన వైనం ఎంఎల్ఏ జోక్యంతో సద్దుమణిగిన ఎప్పుడు రచ్చ మొదలవుతందో అని ఉదయగిరి మండల తెలుగు తమ్ముళ్ళ అంతర్మథనం. ఇదిలావుంటే కొండాపురం మండల టీడీపీలో మాజీ జడ్పీటీసీ దామ మహేష్ అదే మండలానికి చెందిన జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి సీనియర్ నాయకుడు యారం. కిష్టయ్య మధ్య ఘర్షణ మొదలైంది అది చినికి చినికి చివరికి బాహభాహికి దిగడం మాజీ జడ్పీటీసీ దామా మహేష్ మరో నాయకుడు యారం. కిష్టయ్య పై చేయి చేసుకోవడం వరకు వెళ్ళింది. రెండు ఘటనలు ఎంఎల్ఏ వుండగానే జరగడం కొసమెరుపు

## ఆరోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం..

**దాత పఠాన్ గౌస్ బాషాకు అభినందనలు వెల్లువ..**



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** అల్లంపాడు గ్రామానికి చెందిన షేక్ ఖాజావలి కొంత కాలంగా లివర్ సంబందించిన వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో వారికి తనవంతు సహాయంగా పల్లవోలు గ్రామానికి చెందిన పఠాన్ గౌస్ బాషా 13000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఎవరికి వారే యమునా తీరు అన్న రీతిలో ఉన్న నేటి సమాజంలో తనలోని మానవత్వాన్ని పరమలింప చేసే విధంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం అందించి తనలోని మానవత్వాన్ని పఠాన్ గౌస్ బాషా చాటి చూపాడని పలువురు ఆయనను సోషల్ మీడియా వేదికగా అభినందించారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.



**అక్షర విజేత ఉదయగిరి:**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలంలో రేపు జరిగే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి అందరు హాజరు కావాలని వరికుంట పాడు మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ కాకర్ల సురేష్ పాల్గొనీ 11 గంటలకు బస్టాండు సెంటర్లో పార్టీ జెండాను ఆవిష్కరిస్తారని కావున నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు..

## టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

**టిడిపి మండల కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు.**



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నేడు ఉదయం 9 గంటలకు మర్రిపాడు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో మేరకు ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగురని అదేవిదంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కూడా నిర్వహించబడునని .. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మర్రిపాడు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## కవి సమ్మేళనంలో ఎమ్మెల్యే సోమిరెడ్డిచే చిరుసన్మానం

**రచయిత (కవి)రామాయణం దుర్గాప్రసాద్ కి పలువురి అభినందనలు**





**అక్షరవిజేత/నెల్లూరు బ్యూరో :** ప్రాచీన తెలుగువిశిష్ట అధ్యనకేంద్రం వద్ద భారత ప్రభుత్వం వారు నిర్వహించిన తెలుగు సంవత్సరాది విశ్వావసు ఉగాది న నిర్వహించిన కవిసమ్మేళనంలో భాగంగా మర్రిపాడు మండల పరిధిలోని ఖాదర్పూర్ గ్రామ నివాసి రచయిత (కవి) రామాయణం దుర్గాప్రసాద్ పాల్గొని తాను స్వయంగా రచించిన కవిత్వాలతో అందరినీ మంత్ర ముగ్దులను చేసి తన అమూల్యమైన కంఠం తో కవితాగానం వినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చే చిరు సన్మానం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రామాయణం దుర్గాప్రసాద్ తనలో దాగి ఉన్న రచనా కవిత్వాల ను ప్రదర్శించేందుకు చక్కటి అవకాశం కల్పించిన ప్రముఖులకు రుణపడి ఉంటానని మీ అందరి స్ఫూర్తితోనే ముమ్మందు మరెన్నో స్టేట్స్ పెర్ఫార్మన్స్‌లతో ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలు కొనసాగిస్తానని తెలిపారు. ఈ విధంగా రాష్ట్రంలో నలుమూలల ఎక్కడ కవిత్వాల సమ్మేళనం నిర్వహించినా అందులో చురుగ్గా పాల్గొంటూ తనలోని విశిష్ట ప్రతిభతో ప్రేక్షకుల మన్ననలను,ప్రశంసలను పొందుతున్నారు.

## గూడెం డిపో నుంచి అల్ట్రా డీలక్స్ బస్సులు




**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ప్రయాణికుల సౌకర్యార్థం తణుకు డిపో నుంచి విజయ వాడ వెళ్లే అల్ట్రా డీలక్స్ బస్సులు తాడేపల్లిగూడెం డిపోకు వచ్చి వెళ్తాయని తణుకు డిపో మేనేజర్ సప్ప గిరిధర కుమార్, గురిం డిపో మేనేజర్ వైయస్సార్ మూర్తి తెలిపారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు.ప్రతి 50 నిమిషాలకు ఆల్ట్రా డీలక్స్ బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. తణుకు తాడేపల్లిగూడెం డిపో నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులకు ఉంగుటూ రు, నారాయణపురం, చేబ్రోలు, పూళ్ల, కైకరం, భీమడోలు రైల్వే గేటు, గుండుగొలను సెంటర్లలో పికప్ పాయింట్లు ఇచ్చామని అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని వారు కోరారు.

## ముస్లింలకు అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం..

**ఇఫ్తార్ విందు" లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు...**



**అక్షరవిజేత,భీమవరం :** పేద ప్రజలకు దానధర్మాలను అవలంబించడం పవిత్ర రం జాన్ మాసం ప్రతీక అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ పరిష్కరించుకుని భీమవరం టౌన్ హాల్ నందు నిర్వహించిన "ఇఫ్తార్ విందు" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్టిరాహుల్కుమార్రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ నాగరాణిమాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్ర మైనది రంజాన్ మాసం అని, ప్రతి ఒక్క ముస్లింకు మంచి జరగాలని, విద్యా, వ్యాపారం, ఉపాధిలో రాణించాలని ఆకాం క్షించారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అందరికీ రంజా న్ పర్వదినాల శుభాకాంక్షలు తెలుపుతూ నెలరోజులు దీక్ష లో పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరించడం జరుగుతుందని, అల్లా ఆశీస్సులతో ముస్లింలం దరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటు న్నానని, ముస్లింలకు అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాల న్నారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నౌషర్ , కార్యదర్శి జాకీర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ ఆలీ జానీ, సెక్రటరీ షాబు, నియోజ కవర్గం అధ్యక్షులు ఖాలీలు, ఎస్ నసీమా బేగం, ఎండి షబీనా,నసీమా షబీనా ఫిరోజ్, షేక్ రబ్బాని ఆజాహాద్, కూట మి నాయకులు ముస్లిం సోద రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఉగాది వేడుకల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు...




**అక్షరవిజేత,భీమవరం :** ఈనెల 29వ తేదీన భీమవరం ఎస్ఆర్ కేఆర్ కళాశాలలో ఏబీ వీపీ అధ్వర్యంలో జరిగే ఉగాది వేడుకల బ్రోచర్ ను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) ఆవిష్కరించారు. ఉగాది అందరూ చేసుకునే పండుగ అని, శ్రీవిశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభ ప్రదంగా ఉండాలన్నారు. ఏబీ వీపీ విభాగ్ కన్వీనర్ డిన్ను, సెక్రెటరీ ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ జగదీశ్, జనసేన పట్ట ణ అధ్యక్షుడు చెనమల్ల చంద్ర శేఖర్, యర్రంశెట్టి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న వేమగీత పుస్తక ఆవిష్కరణ...

**జస్టిస్ ఆకుల శేషసాయి, పద్మశ్రీ డా. ఎంఆర్ రాజులు రాక...**



**అక్షరవిజేత,భీమవరం :** ఉగాది పండుగను పురస్క రించుకుని ఈనెల 30న ఆనంద పంక్షన్ హాల్లో వేమన యోగీంద్రుని 500 పద్యర త్నాల "వేమగీత" పుస్తక ఆవి ష్కరణ జరుగుతుందని నిర్వా హకులు కలిదిండి సుబ్బరాజు, దాయన చంద్రజీ, డా ఎ నరసిం హరాజు, కంతేటి వెంకటరాజు తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడా రు. ప్రజాకవి విశ్వకవి వేమన వ్రాసిన తెలుగు పద్యాలలో 1000 పద్యాలను గ్రంధి శ్రీరామమూర్తి, యిర్రింకి నరసింహమూర్తి జంట కవులు సంస్కృతంలో అనువాదం చేసారని, వాటిలో 500 పద్యాలను సిపి బ్రౌన్ మహాశయుడు ఆంగ్లలోకి అనువదించారు. మిగిలిన 500 పద్యాలను బహుభాషా పండితులు స్వర్గీయ కలిదిండి నరసింహరాజు ఆంగ్ల పద్యాను వాదం చేశారు. వేమన కవి వ్రాసిన ఈ 500 పద్యాలను నరసింహరాజు వ్రాసిన ఆంగ్ల పద్యానువాదాలను రిటైర్డ్ ప్రిన్సిపాల్ చంద్రజీ వ్రాసిన తెలుగు భావాలను "వేమగీత" గా కవి కుమారులు రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ కలిదిండి సుబ్బరాజు మనుమడు సర్జికల్ ఆంకాలజిస్ట్ డా కెవివి నరసింహరాజు ప్రచురించారని అన్నారు. ఈ పుస్తకాన్ని ఈనెల 30న ఉదయం 10 గంటలకు ఆనంద ఫంక్షన్ హాల్ లో జస్టిస్ ఆకుల శేషసాయి,పద్మశ్రీ డా. ఎం.ఆర్. రాజు, డా.జి. గోపాలరాజు,విశ్లేషకులు ప్రొఫెసర్ అద్దంకి శ్రీనివాస్ లు ఆవిష్కరిస్తారని తెలిపారు. ప్రముఖులు హాజరుకానున్నారని అన్నారు.పాండు రంగరాజు,అల్లూరి భరత్ కుమార్ పాల్గొన్నారు.

## మన సంస్కృతి సంపద మన పండుగ లే .. జిల్లా కలెక్టర్ నాగరాణి...



**అక్షరవిజేత, భీమవరం :** కొత్త సంవత్సరం ఆరంభమ వుతోందని,ఈ ఏడాది అందరి జీవితాల్లో కొత్త ఆశ, సంతోషం నింపాలని జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి అన్నారు. శ్రీవి జ్ఞానవేదిక ఆధ్వ ర్యంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నాగరాణి ఉగాది వేడుకల బ్రోచర్ను ఆవిష్కరించారు.నాగరాణి మాట్లాడుతూ మనసంస్కృతి సంపద మన పండుగలని,మన సాంప్ర దాయాలు యుగాంతం వరకు చెరగని ముద్రలని, భీమవరం 36 ఏళ్లుగా ఉగాది వేడుకలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

నిర్వాహకులు కాంతేటి వెంకటరాజు,చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 30న భీమేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది వేడుకలను నిర్వహిస్తున్నామని,50 మంది విశిష్ట సేవాతత్పరులకు ఉగాది పురస్కారాలను అందిస్తున్నామని తెలిపారు.

## ఎస్ ఆర్ కే ఆర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతికి నిర్వాన్ యూనివర్సిటీ పీహెచ్డీ...



**అక్షరవిజేత,భీమవరం:** స్థానిక ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సామంతపూడి స్వాతికి పంజాబ్‌లోని నిర్వాన్ యూనివర్సిటీ నుండి ఈసీఈలో డాక్టరేట్ అందుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు చెప్పారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తరఫున వైస్ ప్రెసిడెంట్ ఎస్వి రంగరాజు డాక్టర్‌స్వాతిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ నిర్వాన్ యూని వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నిర్మల్ శర్మ పర్యవేక్షణలో, కో గైడ్‌గా డాక్టర్ నీరజ ఆధ్వర్యంలో "డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఎఫిషియన్ట్ అర్థమె టిక్ అండ్ లాజిక్ యూనిట్ యూజింగ్ ఫిన్ పెట్ టెక్నాలజీ"అనే అంశంపై తానుచేసిన పరిశోధనకు గాను నిర్వాన్ యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసింది అన్నారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.ఎంజగపతిరాజు,ఈసీఈఇన్చార్జిహెడ్‌ప్రొఫెసర్‌జీవిపద్మారావు డాక్టర్‌స్వాతిని అభినందించారు

## నాయి బ్రాహ్మణ సామాజిక చైతన్యం కోసం యువత పోరాడాలి...



**అక్షరవిజేత,భీమవరం:** నాయిబ్రాహ్మణులు సంఘటితంగా పోరాడాలని అందుకు యువత ప్రధానంగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర ప్రదేశ్ నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంస్కృతిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పివి రమణయ్య సూచించారు. శుక్రవారం భీమవరం లోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ సందర్శించిన సందర్భంగా ఆయన భీమవరం పట్టణనాయి బ్రాహ్మణ సంఘీయులను ఉద్దేశించి మాట్లాడారు.జిల్లా సంఘంతో పాటు మండల,పట్టణస్థాయి సంఘాలు కూడా మరింత పటిష్టంగా ఉండాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా భీమవరం పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మల్లువలస రఘుబాబు, మల్లువలస రాము,వేపాడు పెద్దిరాజు, గోడపువలస ఏసు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు తమ సంఘ భవనాన్ని సందర్శించి తమ సంఘానికి తగు సూచనలు అందించిన రమణయ్యను భీమవరం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరఫున ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి సత్యనారాయణ, కార్యదర్శి సిహెచ్ బంగారరావు తదితరు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను వాడితే కఠిన చర్యలు తప్పవ్...



**అక్షరవిజేత,భీమవరం :** వ్యాపారస్తులు ప్లాస్టిక్ ను వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వ రరావు, ప్లాస్టిక్ నిషేధ కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి హెచ్చరించారు. జెపి రోడ్డులోని హాట్ లైన్స్ వీధిలో పలు షాపులను శుక్రవారం తనిఖీ చేశారు. ప్లాస్టిక్ కవర్లలో టీ విక్రయిస్తున్న షాపు వారిని గుర్తించామని, వారిని మంద లించి మరొకసారి ఇటువంటి సంఘటనే జరిగితే జరిమానా లతోపాటు చర్యలు తీసుకుం టామని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని వారు కోరారు.

## కార్పొరేషన్ రుణ దరఖాస్తులను పరిశీలించిన అధికారులు మరియు బ్యాంక్ మేనేజర్లు







**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు బీసీ, కాపు కార్పొరేషన్ రుణముల నిమిత్తం ఓబి ఎంఎంఎస్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకున్న కోటనందూరు మండల అభ్యర్థుల దరఖాస్తులను కోటనందూరు మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలించారు. యూనియన్ బ్యాంక్ పి కొట్టాం,కెనరా బ్యాంక్ భీమవరపుకోట, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోటనందూరు మేనేజర్లు మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో పి వెంకట నారాయణ పర్యవేక్షణలో దరఖాస్తులను పరిశీలించారు. బీసీ కార్పొరేషన్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 200 మంది, కాపు కార్పొరేషన్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 40 మంది హాజరైనట్లు ఎంపీడీవో వెంకటనారాయణ తెలియజేశారు.



# ఉచిత కంటి వైద్య శిబిరం...ప్రభుత్వ విప్ దివ్య





**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం ప్రజా అవసరాలను గుర్తెరిగి తదనుగుణంగా ప్రభుత్వపరంగానూ, లేదంటే సేవా సంస్థల సహాయ సహకారాలతో తుని ఎమ్మెల్యే యనమల దివ్య స్పెషల్ క్యాంపైన్లు ఏర్పాటు చేస్తూ ప్రజా నేత అనిపించుకుంటున్నారు. కంటి సంబందిత వ్యాధులతో వైద్య సేవల కోసం ఎదురు చూస్తున్న పేదల అవసరాలను గుర్తించిన ఎమ్మెల్యే దివ్య కంటివైద్య శిబిరాన్ని సంకల్పించారు. ఎమ్మెల్యే యనమల దివ్య పిలుపు మేరకు ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ఆర్కే కుమార్ స్పందించారు. ఈనేపథ్యంలో తునిలోని అతిథి ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన మెగా ఉచిత కంటివైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే యనమల దివ్య ప్రారంభించారు. ఈశిబిరానికి విశేష స్పందన లభించింది. వందలాది మందికి డాక్టర్ ఆర్కే కుమార్ నేతృత్వంలోని వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్స అవసరం ఉన్నా వారిని గుర్తించి అందుకు ఏర్పాట్లు చేసారు. మిగతా వారికి ఎమ్మెల్యే యనమల దివ్య చేతుల మీదుగా కంటి అద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్బంగా యనమల దివ్య మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలు తరుచూ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, యనమల లక్ష్మణ రావు మాజీ చైర్మెన్లు ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, ఇన్ చార్జ్ చైర్‌పర్సన్ కుచ్చర్లపాటి రూపాదేవి, మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ, గంట్ల చిన్నారావు, తటవర్తి రాజా, దంతులూరి శ్రీనివాసరాజు, పరవాడ తాతబాబు, నార్ల రత్నాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ అన్నవరం గ్రామదేవత నూకాలమ్మ సంబరాలు....

### గ్రామ దేవతను దర్శించుకున్న ప్రభుత్వ విప్ దివ్య.

**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తునిమండలం ఎస్ అన్నవరం గ్రామదేవత సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. కొత్త అమావాస్య వేడుకలతో నూకాలమ్మ అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తుని మండలం ఎస్. అన్నవరం గ్రామ దేవత నూకాలమ్మ అమ్మవారి ప్రభుత్వ విఫ్ యనమల దివ్య దర్శించుకున్నారు. దైవదర్శనం కోసం విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్యకు ఉత్సవ కమిటీ ఘనస్వాగతం పలికారు. నూకాలమ్మ అమ్మవారికి చీర, జాకెట్ తో పసుపు కుంకుమ సమర్పించిన ఆమె నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కూటమి



నేతలు పోలిశెట్టి రామలింగేశ్వర రావు, చోడిశెట్టి గణేష్, వంగలపూడి నాగేంద్ర, అప్పన రమేష్, బోడాల జమీలు ఉగ్గిన రాజు, పోలి



శెట్టి మార్కేండేయులు, జువ్వాది నాగేశ్వరావు, చోడిశెట్టి శేషగిరి, తుమ్మలనాని బాబు, సాకారాము, వంగలపూడి వాసు పాల్గొన్నారు.

# ఎటు చూసినా ఇక భీమవరం అంతా సీసీ రోడ్లే ..

### 5 వార్డులలో రూ 2 కోట్ల 58 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...

**అక్షరవిజేత,భీమవరం :** ఇక ఎటు చూసినా భీమవ రంలో సీసీ రోడ్లే కనిపిస్తాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. శుక్రవారం భీమవరంలోని పలు వార్డులో సుమారు రూ 2 కోట్ల 58 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్య సభ మాజీ సభ్యురాలు సీతా రామలక్ష్మి ప్రారంభించారు. పట్టణంలోని 23వ వార్డులో 39.50 లక్షలతో బిటి రోడ్డు, 26వ వార్డులో రూ 84 లక్షలతో సిసి రోడ్డు, రూ 23.40 లక్షలతో బిటి రోడ్డు, 19వ



వార్డులో రూ 16 లక్షలతో సిసి రోడ్డు, 7 వార్డులో రూ 16 లక్షలతో సిసి రోడ్డు, 29 వార్డు గొల్లవానితిప్ప రోడ్డులోని రూ 8.60 లక్షతో సిసి రోడ్డు, రూ 28.80 లక్షలతో సిసి రోడ్డు, రూ 24.70 లక్షలతో మొత్తం రూ 2 కోట్ల 58 లక్షలతో సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. భీమవరం నియోజకవర్గం ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధితో కళకళలాడుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కనిపిస్తుందని, కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మరోసారి రుజువు అయ్యిందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, ఆ వార్డుల పెద్దలు, ఇన్ చార్జులు పాల్గొన్నారు.

# జిల్లాలోని మహిళలు గుర్రపు డెక్క ద్వారా వర్మి కంపోస్ట్, వివిధ వస్తువులు తయారుచేసి, మార్కెటింగ్ చేసేందుకు సిద్ధంగా ఉండాలి...

### దీనికి సంబంధించిన చర్యల ను వేగవంతం చేయాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు...

**అక్షరవిజేత,భీమవరం:** శుక్రవారం జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి పాలకోడేరు మండలం గొల్లలకోడేరు వంతె న వద్ద డ్రైన్ లో గుర్రపు డెక్క ను పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడ ఉన్న మహిళలతో గుర్రపు డెక్కను ఎలా సద్వినియోగం చేయవచ్చు, ఆదాయాన్ని ఎలా పొందవచ్చు వివరించారు. గుర్రపు డెక్క కారణంగా సాగు నీటి ప్రవాహానికి అంటంకంగా ఉండటంతో వరదలు సమ యంలో జిల్లాలోనీ వేలాది ఎక రాలు ముంపుకు గురవు తున్నాయన్నారు. దీనిని నివారించేందుకు ఆలోచనచేసి గుర్రపు డెక్కను వినియోగించి వర్మీ కంపోస్ట్, ప్రత్యామ్నాయ వస్తువులురూపొందించేందుకు



డీఆర్డీఏ, వ్యవసాయ శాఖలను సన్నాహకచర్యలకుఆదేశించడం జరిగిందన్నారు. చాప్ కట్టర్స్ తో గుర్రపు డెక్కను ముక్కలుగా కట్ చేసి తొలిదశలో వర్మీ కంపోస్ట్ తయారు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వర్మీ కంపోస్ట్ యూనిట్స్ ఏర్పాటుకు మహిళలు ముందుకు రావాలన్నారు. ప్రతి సంవత్సరం గుర్రపు డెక్క నిర్మూలనకు కోట్లాది రూపాయలు నీటిపారుదల శాఖ ఖర్చు చేయడం జరుగుచున్నదన్నారు. దీనికి చాలా విషపూరితమైన మందులను వినియోగించడం జరుగుచున్నదని, దీని కారణంగా సాగు, త్రాగు నీటి వనరులు పెద్ద ఎత్తున కలుషితం అవుతున్నాయని, తద్వారా ప్రజలకు ఆరోగ్య సమస్యలు, జంతువులకు, జలచరాలకు నష్టం జరుగుతుందన్నారు. గుర్రపు డెక్కను సద్వినియోగం చేసుకోవడం ద్వారా జిల్లాను వరదల నుండి రక్షించుకోవడంతో పాటు, ప్రభుత్వానికి కోట్ల రూపాయలు అధాతో పాటు, అలాగే ప్రజలు, జల చరాలుకు మేలు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఆర్థిక వనరుగా మార్చుకునేందుకు మహిళలు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంలో డీఆర్డీఏ పిడి ఎమ్ ఎస్ ఎస్ వేణుగోపాల్, తహాసిల్దార్ విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ రామ్ ప్రసాద్, ఇరిగేషన్ ఎ. ఈ వెంకటేశ్వరరావు, మహిళలు, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల పై అక్రమ అరెస్టు లు ఆపాలి

### తహసీల్దారు శేషపతి కి వినతి పత్రం అందజేసిన యు.జె.ఎఫ్

**అక్షర విజేత ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరు జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఆపాలని ఎమ్మిగనూరు తహసీల్దారు కు వినతి పత్రం సమర్పించారు . అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మీడియా వేదికగా ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూడడం అన్యాయమని , ఇది ప్రభుత్వాలకు తగదని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ జిల్లా జాయింట్ సెక్రెటరీ వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో మన తెలుగు దినపత్రిక ప్రతినిధి రంగన్న పై జూకల్ పోలీసులు అక్రమ అరెస్టు చేయించడం అన్యాయమని పదవ తరగతి గణిత శాస్త్రం ప్రశ్నాపరతం లీక్ కావడంతో సంబంధిత మన తెలుగు దినపత్రిక తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి గంగన్న వారి ఆకుల ప్రచురించారు దీనిపై అతి ఉత్సాహం ప్రదర్శించిన జూకల్ పోలీసులు గంగన్న అక్రమ అరెస్టు చేశారని ఈ ఘటనలు జర్నలిస్టు ఫోరం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు , తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ , ప్రభుత్వాలు జర్నలిస్టులపై వేధింపులు ఆపి అక్రమ ఆపాలని మంత్రాలయం మన తెలుగు దినపత్రిక ప్రతినిధులు ఎం రాజు ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జి రంగన్న పాల్గొన్నారు.



## ఏపీ మెడికల్ కౌన్సిల్ బోర్డు మెంబరుగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చుండూరి మల్లేశ్వరి నియామకం



**అక్షరవిజేత,భీమవరం:** భీమవరం పట్టణానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చుండూరి మల్లేశ్వరి ఏపీ మెడికల్ కౌన్సిల్ బోర్డు మెంబరుగా నియమితులైన సందర్భంగా భీమవరం ఆర్ఎంపి మరియు పి.ఎం.పి అసోసియేషన్ అధ్య క్షులుమల్లువలసమణికుమార్, కార్యదర్శి ఉండపల్లిరాంబాబు, ట్రెజరర్ మాగంటిసూర్య వెంకటప్రసాద్, జాయింట్ సెక్రెటరీలు పులకాండం శివరామకృష్ణ, బొక్క బాలరాజు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈది రవికుమార్ ఆధ్వ ర్యంలోబుద్ధయుగా మహా విహార్ విముక్తి సాధనకై మహా జ్ఞాన దీక్ష...




**అక్షరవిజేత,భీమవరం:** శుక్రవారం విజయవాడ గాంధీ నగర్ ధర్నాచౌక్ వద్ద ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో బుద్ధ యుగా మహా విహార్ విముక్తి సాధనకై మహా జ్ఞాన దీక్ష నిర్వహించారు. దీక్షలో బిఎస్ఐ స్టేట్ ప్రెసిడెంట్ వై. హరిబాబు అధ్య క్షతన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలోముఖ్యడిమాండ్లుబీహార్ రాష్ట్ర ప్రభుత్వం బౌద్ధులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 1949 బీటీఎం యాక్ట్ ను రద్దు చేయాలని మహాబోతులకు బౌద్ధులచే అ ప్రదేశాన్ని అప్ప గించాలని, ఆంధ్రప్రదేశ్లో 40 బుద్ధ పురాతన ఆలయాలని రాష్ట్ర ప్రభుత్వం పరిక్షించే బాధ్యతను వెంటనే తీసుకో వాలని, రాష్ట్ర లో ఉన్న బుద్ధులు అందరు కూడా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఎస్ఐ వైస్ ప్రెసిడెంట్ కోనా జోషప్, పశ్చి మగోదావరి జిల్లా ప్రెసిడెం ట్ ఈది రవికుమార్, జనరల్ సెక్ర టరీ గాతల సందీప్, సెక్రటరీ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బేతాళకమలాకర్, ఆదర్రాజు, బిఎస్ఐ స్టేట్ నాయకులు, అభి మానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సి చంద్ర శేఖర్ రెడ్డి ని కలిసిన అక్కలరెడ్డి భాస్కర్ రెడ్డి

### పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తాం : అక్కల రెడ్డి నారాయణరెడ్డి



**అక్షరవిజేత,అనంతసాగరం :** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మరియు నెల్లూరు సిటీ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నెల్లూరులోని క్యాంపు ఆఫీస్ నందుఅనంతసాగరం మండల వైసీపీ నాయకులు అక్కలరెడ్డి భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ యొక్క అభ్యున్నతి పై పలు చర్చలు నిర్వహించడం జరిగిందనిఈ సందర్భంగా వైసీపీ నాయకులు అక్కల రెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అందరు నాయకులు కార్యకర్తలు కలిసి పార్టీని ముందుకు తీసుకుపోయే విధంగా పార్టీ యొక్క అభ్యున్నతి కి కృషి చేసేందుకు దోహదపడతామని ఈ సందర్భంగా వారు అన్నారు. వారివెంట అక్కలరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై కొవ్వొత్తుల ర్యాలీ...



**అక్షరవిజేత,భీమవరం:** రాజమండ్రి లోని కొంతమూరు సమీపంలో క్రైస్తవ దైవజనుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెందడం క్రైస్తవ సమాజానికి తీరంలోటని బేతని చర్చ్ పాస్టర్ఎస్. డానియల్అన్నారు. అనంతరం గురువారం రాత్రి బేతని దేవాలయం వద్ద బేతని లూథరన్చర్చ్చుభ్యులుకొవ్వొత్తులర్యాలీ నిర్వహించడం జరిగిం ది. అనంతరం ఆయన మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారుఈ కార్యక్రమంలో పట్టా. ఇందిరా, ఎన్ సుగుణశీల పీ. కేజియాఫ్లొరెన్, ఎన్ సౌభాగ్య రాణి, గంటా. అనితరాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరించాలిని తాసిల్దార్‌కి వినతి పత్రం

### సీపీఎం పార్టీ మండల నాయకురాలు పద్మ.





**అక్షర విజేత కోటనందూరు.:** కాకినాడజిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరులో సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోటనందూరు సిపిఎం పార్టీ మండల నాయకులు ఎస్కే పద్మ డిమాండ్ చేశారు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నాచేసి తహల్దార్‌కి వినతి పత్రం శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబ్జినూకరాజురామలక్ష్మిరావులమ్మ బ్రహ్మనాయుడు అప్పలనరసయ్యరాజు పాల్గొన్నారు.



## రీ సర్వే ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**అక్షర విజేత మంత్రాలయం:** మంత్రాలయం మండలం చెట్నహళ్లిలో. జరుగుతున్న భూముల రీ సర్వే ను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ శుక్రవారం తనిఖీ చేశారు రీ సర్వే సంబంధించిన అంశాలపై గ్రామ సచివాలయంలో సర్వేర్లు పంచాయతీ సెక్రటరీ డిజిటల్ అసిస్టెంట్ తో సమీక్ష సమావేశం త నిర్వహించారు అనంతరం భూములు రి.సర్వే పై గ్రామ ప్రజలు అభిప్రాయాన్ని తెలుసుకున్నారు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా. రీ సర్వేను పకడ్బాధిగా .చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే అశోక్ మరియు సచివాలయం డిపార్ట్మెంట్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నూతన గౌరవ అధ్యక్షులుగా ఖాజా పీర్



**అక్షర విజేత,ప్యాపిలి:** పట్టణంలోని జామియా మసీద్ నూతన కమిటీని శుక్రవారం ముస్లిం సోదరులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా మైనార్టీ నాయకులు ఖాజా పీర్, అధ్యక్షులు గా మహబూబ్ సాహెబ్, ఉపాధ్యక్షులుగా జహంగీర్ సాహెబ్, సెక్రటరీగా కాలే మహబూబ్ సాహెబ్, ట్రెజరర్‌గా మిర్చి ఖాజాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జామి యా మసీదు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గౌరవాధ్యక్షులు ఖాజా పీరు మాట్లాడుతూ జామియా మసీదు, మైనారిటీల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా తమ నూతన కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతన కమిటీకి పట్టణ ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

**ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**అక్షరవిజేత.,దెందులూరు:-**పదవి అంటే అలంకారం కాదు ప్రజల పట్ల మనకు పెరిగిన బాధ్యతగా భావించాలి అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కూటమి నాయకులకు తెలిపారు. పెదవేగిలోని దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం పలుగ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వినతులు స్వీకరించి తక్షణమే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఏలూరు రూరల్ మండలం వైస్ ఎంపీపీగా ఎన్నికైన గండికోట నాగరాజు శుక్రవారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా నూతనంగా వైస్ఎంపీపీగా ఎన్నికైన గండికోట నాగరాజుని ఎమ్మెల్యేప్రభాకర్ అభినందించారు.ఏలూరు రూరల్మండల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లుబాబు,తెలుగు యువతఅధ్యక్షులు మోతుకూరి నాని,ఏలూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు క్లస్టర్ ఇంచార్జ్ నేతల రవి కొల్లేటి సంఘం అధ్యక్షులు సైదు సత్యనారాయణ కూటమినాయకులు కమ్మ శివరామకృష్ణ,దశరథరామయ్య,జమలయ్యపలువురునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా పలక జీడి వారపు సంతలో ర్యాలీ



**అక్షర విజేత కొయ్యూరు :** అల్లూరి జిల్లా కొయ్యూరు యు .చీడిపాలెం పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన పలకజీడి వారపు సంతలో ఈ రోజు మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ జరిగింది. వారపు సంతకు వచ్చిన పలు గ్రామాల గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలు వద్దు, గిరిజనుల అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు చేశారు. మావోయిస్టులారా ఎవరి కోసం ఈ వారోత్సవాలు, ఎందుకు కట్టాలి స్థూపాలు అంటూ ర్యాలీ నిర్వహించారు.

## తెలంగాణలోని ఈ జిల్లాలకు తీవ్రమైన ఎండల అలర్ట్

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి.ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఇక, రాగల నాలుగు రోజులపాటు ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని పేర్కొంది.ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.గత రెండు రోజుల నుంచి సాధారణ ఉష్ణోగ్రతలు నమోదుకాగా ఒక్కసారిగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో సాధారణం కంటే ఒక డిగ్రీ అధికంగా నమోదైందని వాతావరణశాఖ తెలిపింది.రాబోయే నాలుగు రోజులు ఉత్తర, దక్షిణ, తూర్పు తెలంగాణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. ప్రస్తుతం ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.పశ్చిమ జిల్లాల్లో 36 డిగ్రీల నుంచి 40 వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.హైదరాబాద్‌లో సాధారణం కంటే ఒక డిగ్రీ అధికంగా నమోదవుతుందని పేర్కొంది.మార్చి నెలాఖరు నుంచి తెలంగాణలో వడగాల్పులు వీచే అవకాశ ముందని వాతావరణశాఖ వెల్లడించింది.ఇక,ఉమ్మడి నల్గొండజిల్లాలో ఎండతీవ్రత ఎక్కువగానే ఉంటోంది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజుల నుంచి పలు ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.శుక్రవారం అత్యధికంగా నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి, కట్టంగూర్ ప్రాంతాల్లో 41.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్గొండజిల్లాలో 20 ప్రాంతా ల్లో ఆరెంజ్ హెచ్చరిక స్థాయిలో 41డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.మరో పది ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. సూర్యాపేట జిల్లాలో 3 ప్రాంతాలు, యాదాద్రి జిల్లాలో 13ప్రాంతాల్లో 40డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రానున్న నాలుగు రోజులపాటు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదుకానున్న క్రమంలో ప్రజలుతగుజాగ్రత్తలు తీసుకోవాల.

## జిల్లాలోని ప్రజలకు మెరుగైన జీవనోపాదులను ఏర్పాటు చేయటంతో పాటు, పొదుపు చేయడంపై విస్తృత అవగాహనకల్పించాలి...

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారుల కు ఆదేశాలు జారి...**



**అక్షరవిజేత,భీమవరం:**శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఇటీవల అమరావతిలో జరిగిన ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో జిల్లాకు సంబంధించి ప్రస్తావించిన అంశాలపై జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మెరుగైన జీవనోపాదులను ఏర్పాటుచేసి, సంపాదనను పొదుపు చేసుకోవడం ఎలాగో పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలన్నారు .మహిళా గ్రూపులకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న వివిధ రణాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కొంత మంది భవిష్యత్తు అవగాహన లేక పొందిన రుణాలతో విలాసవంతమైన వస్తువులను కొనడం,వాటిని తీర్చడానికి మళ్లీ అప్పులను అప్పులను చేయడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఏదైనా కార్యక్రమం చేస్తున్నప్పుడు ఆడంబరాలకు పోకుండా ఖర్చు చేయడం అలవాటు చేసుకుంటే, పొదుపు వలన భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. పిల్లలకు ఉన్నతమైన చదువులు చదివించాలని ఎక్కువ డబ్బును ఫీజులు రూపేనా చెల్లించి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇంజనీరింగ్ వంటి కోర్సులు కన్నా ఐటిఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సులు తక్కువ ఖర్చుతో పూర్తి అవడమే కాకుండా, ఉద్యోగ అవకాశాలు నూరు శాతం ఉన్నాయని ఈ విష యమై తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ అనుబంధ శాఖలు,డి ఆర్ డి ఏ, పరిశ్రమలు, డ్వామా, మున్సిపల్ శాఖలలో జరుగుచున్న కార్యక్రమాలపై ప్రధానంగా ప్రస్తావించారు.వ్యవసాయం, హార్టికల్చర్ వేస్టేజ్ ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో ఆలోచన చేయాలన్నారు. కొబ్బరి పీచు ద్వారా బై ప్రొడక్షన్ తయారుచేసి మార్కెటింగ్‌కు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. కోనసీమలో ఉన్న కోకోనట్ బోర్డుకు కొబ్బరి రైతులను తీసుకొని వెళ్లి అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించేందుకు నవధాన్యాలతో మూడోవ పంటను వేసి భూసారాన్ని పెంపొందించేలా చూడాలన్నారు.25 శాతం ప్రజలు స్థానికంగా వినియోగించే ధాన్యము రకాలను పండించాలన్నారు.గేదెలు,ఆవులు ద్వారా వచ్చే పేడను కంపోస్ట్‌గా వినియోగించి,తద్వారా వాటి యజమానులకు ఆదాయం సమకూర్చాలన్నారు సాధ్యమైనంత ఎక్కువ కాటిల్ షెడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా అధికారిని ఆదేశించారు. ఎంత మందికి పశువులు ఉన్నాయి, ఇంకా ఎంతమందికి పశువులు అవసరం వివరాలను సేకరించి అవసరమైన వారికి పశువులను అందజేసేలా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.సరైన రీతిలో జిల్లాలో గుర్రపు డెక్క నుండి వర్మీ కంపోస్ట్, తదితర వస్తువులను రూపొందించడానికి పెద్ద ఎత్తున ఆలోచన చేస్తున్నట్లు వివరించారు.హెూటల్స్ ఫంక్షన్ హాల్స్ లో పెద్ద మొత్తంలో వచ్చే వేస్ట్ ను డిస్పోస్ చేసేలా వారు వద్దనే కంపోస్ట్ ఫిట్స్ ను ఏర్పాటు చేసుకునేలా తీర్మానించి సదరు యాజమాన్యాలకు తెలియజేయాలన్నారు.వేసవి వేడి గాలుల నుండి ప్రజలు రక్షణ పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రైస్ మిల్లర్స్ బాయిలర్ యూనిట్స్ కూడా ఏర్పాటు చేసేలా చూడాలని పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు ఎక్కువ డిమాండ్ ఉందని, జిల్లాలో పెద్ద మొత్తంలో పోలీ హౌసెస్, గ్రీన్ హౌసెస్ నిర్మాణాలకు ఎంటర్‌పెన్యూర్స్‌ను ప్రోత్స హించాలన్నారు .తద్వారా నాణ్యమైన ఫలాలు, కూరగాయలు, పువ్వులు ఉత్పత్తికి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు.సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డి ఆర్ డిఏపి డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డీఏవో జెడ్.వెంకటేశ్వరరావు, ఉద్యానవన శాఖ అధికారి దేవేంద్ర కుమార్, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, పరిశ్రమ శాఖ అధికారి యు.మంగపతి రావు, సిపిఓ కే.శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ జవ్వార్ హుస్సేన్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి అప్పారావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై వేసిన విద్యుత్ బారాలను రద్దు చేయాలి సిపిఎం డిమాండ్



**అక్షర విజేత మంత్రాలయం:**కూటమి ప్రభుత్వం ప్రజలపై వేసిన విద్యుత్తు బారాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అంజి బాబు డిమాండ్ చేశారు సిపిఎం కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంత్రాలయం విద్యుత్ ఏ ఈ కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించి. ఏఈ. గోవింద్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై భారాలు వేస్తుందని విమర్శించారు అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువ ఉంటున్నాయని అన్నారు ఫిక్స్ చార్జీల పేరుతో, కస్టమర్ చార్జీల పేరుతో, ఆలస్యమైందని సాకుతో 25 సర్ చార్జి, కనెక్షన్ తొలగించినట్లు రాసుకొని రీకనెక్షన్ పేరుతో చార్జీలు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు 2014 -19 వినియోగించుకున్న విద్యుత్ చార్జీలను ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వసూలు చేస్తున్నాం ని అన్నారు కాకుండా 2022 -23, 2023 -24 సంవత్సరాల లో కట్టిన బిల్లుల పైన మళ్లీ అదనంగా సర్దుబాటు చార్జీల పేరుతో వసూలు చేస్తున్నారని విమర్శించారు ప్రతినెల యూనిట్ కు 40 పైసలు గత నెలవాడిన కరెంటు చార్జి పైన తర్వాత నెల వసూలు చేస్తున్నారని తెలిపారు దీనికి తోడు సుంకం వసూలు చేసి ఖజానా నింపుకుంటున్నారని అన్నారు ఈ రకంగా విద్యుత్ చార్జీలు పెంచడం లేదంటూనే దొడ్డి దారిన ప్రజల పైన భారం వేస్తున్నారని వీటిని అన్నింటినీ రద్దు చేయాలని కోరారు స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు ఈ కార్యక్రమంలో.. బి.ఎస్.ఎస్. జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవపుత్ర. సిపిఎం మంత్రాలయం మండల శాఖ కార్యదర్శి జయరాజు నాయకులు ప్రాణేష్ అంజి . తదితరులు పాల్గొన్నారు

## నాగలదిన్నె తుంగభద్ర నది నుండి అక్రమ ఇసుక తవ్వకాలు

**ఆ ఏడు ట్రాక్టర్లు ను పట్టుకునే అధికారులు కరువయ్యారు**

**అక్షర విజేత ఎమ్మిగనూరు:**తుంగభద్ర నాగలదిన్నె నది.ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా అధికారుల సహకారంతో చక్కగా ఎటువంటి ఆటంకాలు లేకోకుండా కొనసాగుతోంది. గతంలో 30 ట్రాక్టర్లు ఇసుక తరలించేవి వీటిపై ప్రజలు ఫిర్యాదులు చేయడంతో అధికారులు నామమాత్రంగా వాటిని ఆపారు. ఇది రాజకీయ పెద్దలకు సహించలేదు. తమ అధికారం ఉండగా మా ట్రాక్టర్లని ఆపడం ఏమిటి?అని ఈ అక్రమ వ్యాపారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఏ అధికారి పట్టించుకోకూడదు మా ట్రాక్టర్లు ఇసుక రవాణా చేయాల్సిందేనని అధికారులను ఆదేశించారు. నాయకులకు అనుకూలంగా ఉండే ఏడు ట్రాక్టర్లని నిర్ణయించుకొని ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. వీటిని పోలీసులు, తాసిల్దారు అడ్డుకోవడం జరగనిపని.ఇసుక అక్రమ రవాణాలో రెవెన్యూ, పోలీసు అధికారులకు మామూళ్ళు కూడా ఇస్తున్నారు. ఈ ఏడు ట్రాక్టర్లు కాకుండా ఇతర ట్రాక్టర్లలో ఇసుక రవాణాచేస్తే వాటిని పోలీసులు పట్టుకుంటున్నారు.కేవలం ఆ ఏడు ట్రాక్టర్లే ఇసుక రవాణా చేయాలని చెబుతున్నారు.ఆ ఏడు ట్రాక్టర్లు నందవరం తాసిల్దారు -పోలీస్‌స్టేషన్ ముందు నుండి రాత్రి పగలు అక్రమ ఇసుక రవాణా చేస్తూనే ఉంటాయి.స్థానిక ప్రజలు ఆ ఏడు ట్రాక్టర్లను



గవర్నమెంట్ ట్రాక్టర్లు అని పిలుచుకుంటున్నారు.అవినీతి, అక్రమాలకు కూడా రాజముద్ర వేయాల్సిన పరిస్థితి వచ్చింది.ఎమ్మిగనూరు ప్రాం తంలో రాజకీయ అక్రమాలను అవినీతి దందాలను అరి కట్టే పరిస్థితి దగ్గర్లో కనపడ డం లేదు కేవలం ప్రజలు గమనించి జాగ్రత్త పడాల్సిందే. ఇట్లు కోనేరు నాగేంద్ర ప్రసాద్.

## జీవో 117 రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదలు తెలియచేసిన కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్

**అక్షర విజేత మంత్రాలయం :**మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని మంత్రాలయం,పెద్దకడుబుర్, కోసిగి, కౌతాళం మండలాలలో గల పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి మౌలిక వసతులు ఉపాధ్యాయుల కొరత తదితరు అంశాలపై ఇంచార్జ్ గారి క్యాంపు కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఎంఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ . ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి. జిల్లా విద్యాశాఖ అధికారికి మరియు నాలుగు మండలల ఎంఈఓ లకు వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి మండలంలోని పాఠశాలల్లో



చదివే విద్యార్థిని విద్యార్థులకు తాగునీరు మరుగుదొడ్లు సమస్య లేకుండా చూడాలన్నారు. అలాగే ఎక్కడైనా టీచర్ల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని అన్నారు. పాఠశాలలు భవనాలు శిధిలావస్థలో ఉంటే వాటి స్థానంలో కొత్త వాటిని నిర్మించేందుకు ప్రతిపాదనలుతమకు తెలియచేయాలనీ సూచించారు.అనంతరం డీఈవో మాట్లాడుతూ జీవో 117 రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి డిఇఓ ధన్యవాదలు తెలియచేసారు.

## ప్రజల యోగక్షేమాలు ప్రజాప్రతినిధులు పట్టించుకోరా?

**ప్రజా ప్రతినిధుల పని తీరు పట్ల పలువురు అసంతృప్తి**

**కొయ్యూరు, అక్షర విజేత :** ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి గద్దెనెక్కిన ప్రజా ప్రతినిధులు అవసరం తీరేక కనీస%శీ% ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని ,మండల వాసులు నేరుగా ఆరోపిస్తున్నారు. ఇలాంటి నాయకులను ఒక్కసారితో ప్రజలు పక్కన పెడతారని కురువృద్ధుల అభిప్రాయం., పాడేరు నియోజకవర్గంలో ప్రస్తుత ప్రజాప్రతినిధుల పనితీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితులలో గిరిజన ప్రాంత రాజకీయాలలో రెండవ దఫా పదవులు చేపట్టిన ప్రజా ప్రతినిధులు అరుదని, గత గిరిజన రాజకీయ పరిస్థితులను నెమరు వేసుకుంటున్నారు.అలాగేగిరిజన ప్రాంత రాజకీయాలలో జరగబోయే పరిస్థితుల పట్ల జోస్యం చెబుతున్నారు. ప్రస్తుత మండల స్థాయి, రాష్ట్రస్థాయి, కేంద్ర స్థాయి నాయకుల పనితీరును రచ్చబండలపైచర్చించుకుంటూన్నారు.. సమస్యలపై నాయకులు పరిశీలించరు, పట్టించుకోరు, సరి కదా! కనీసం పలు పత్రికలలో వచ్చిన కథనాల సమస్యలపై సంబంధిత అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీయకపోవడం శోచనీయం. అధికారులతో నాయకులు కుమ్మక్కై ప్రజా శ్రేయస్సు పక్కన పెడుతున్నారని పలువురి అభిప్రాయం. పలువురు అధికారులు నాయకులు ఉన్న మండల కేంద్రంలోనే పలు సమస్యలు తలెత్తాయి. ఇక మారుమూలప్రాంత పరిస్థితులను అర్థం చేసు



కోవచ్చును. మారుమూల గ్రామాలలో పక్కా గృహాలు నిర్మాణ పనులు మధ్యంతరంగా నిలిచిపోయాయి. మండలంలో సాగునీరు, తాగునీరు సమస్య తలెత్తింది.మండల కేంద్రంలో సంవత్సరాలు తరబడి ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదు. మందుల కొరత, వైద్యులు రారు. మండల కేంద్రంలో పలు శాఖల అధికారులు మఖం ఉండరు. కొన్ని వసతి గృహాల హెచ్ఎంలు, వార్డిన్లు విద్యార్థులకు అందుబాటులో ఉండటం లేదు. మైదాన ప్రాంతాల్లో మఖాముంటూ, మన్యములు విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల మరణాలను సైతం కాతర చేయడం లేదు. బాలికల వసతి గృహాలలో పరిస్థితి మరి అధ్వానంగా తయారయింది. మండల కేంద్రంలో కస్తూరి"బా" గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పరిమళ స్థానికంగా మఖాం ఉండడం లేదు. ఉదయం 11 గంటలకు వసతి గృహాన్ని సందర్శించి, సాయంత్రం నాలుగు గంటలు కాకుండానే మైదాన ప్రాంతాలకు మారలి పోతున్నారు. పరీక్షల సమయంలో సైతం విద్యార్థుల విద్యా బోధన పక్కన పెట్టి మైదాన ప్రాంతాలకే పరిమితమవడం విధుల పట్ల ఆమె అశ్రద్ధ వైఖరి తేటతెల్లమవుతుంది. సాయంత్రం వేళ వసతి గృహ పరిసర ప్రాంతాలలో ఆగతాయిలు సంచరిస్తూ విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు.ఇదంతా స్థానిక నాయకుల కళ్ళముందే జరుగుతుంది,. చూస్తూనే ఉన్నారు. పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో విధులు సక్రమంగా నిర్వహించని అధికారుల పట్ల నాయకుల చూపుతున్న ఉదారస్వభావం తేటతెల్లమవుతుందని, నమ్మి ఓట్లు వేసిన ప్రజల పట్ల అశ్రద్ధ వైఖరి కనబడుతుందని పలు ఆరోపణలు వెలువడుతున్నాయి.ఈ పరిస్థితులలో స్థానిక ప్రజాప్రతినిధులపట్ల వచ్చిన ఆరోపణ "మచ్చను" మాపు కునే అవకాశం ప్రజా ప్రతినిధుల మున్ముందు పరిపాలన పైనే ఆధారపడి ఉంది.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com